రేషన్ బియ్యం పట్టివేత

జైపూర్, మార్చి 20: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద మంగళవారం రాత్రి గోదావరిఖని నుంచి చెన్నూర్ మీదుగా మహారాష్ట్ర తరలిస్తున్న 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ట్రాలీలో గోదావరిఖని నుంచి మహారాష్ట్ర తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఇందారం వద్ద మాటు వేసి పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. పట్టుకున్న బియ్యాన్ని పౌర సరఫరాల శాఖకు అప్పగించినట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

బెల్లంపల్లి, మార్చి 20 : మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత పంపిణీ చేశారు. కాలువ రాయమల్లుకు రూ.19,500, తాళ్ల శివకుమార్‌కు రూ.10,500 విలువైన చెక్కులను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

22న పెరిక సంఘం సర్వసభ్య సమావేశం

మంచిర్యాల అర్బన్, మార్చి 20 : జిల్లా పెరిక కుల సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు బేర సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు వేసిన కమిటీల కాల పరిమితి ముగిసినందున 22న ఉదయం పది గంటలకు పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఎస్ కన్వెన్షన్ హాలులో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. పాత కమిటీలను రద్దు చేసి, నూతన కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాలోని పెరిక కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తనిఖీ చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, సీఐ

తాండూర్, మార్చి 20 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని బెజ్జాల, నర్సాపూర్ గిరిజన గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమార స్వామి బుధవారం పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, గ్రామస్తులు, తదితరులున్నారు.

మొక్కలను కాపాడాలి

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

వేమనపల్లి, మార్చి 20 : ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీల్లో మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం కేతనపల్లి, ముల్కలపేట గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ఎండిపోకుండా నీరు సమృద్ధిగా పోయాలని, షిఫ్టింగ్ గ్రేడింగ్ చేపట్టాలన్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నీల్వాయి, కేతనపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నీరు, విద్యుత్, ర్యాంపు, ఫర్నిచర్ తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బాపురావు, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, పోలీసు అధికారి ఆనంద్, పంచాయతీ కార్యదర్శులు అశోక్, జాఫర్, సురేశ్ తదితరులున్నారు.

నియామకం

లక్షెట్టిపేట, మార్చి 20: మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మండలంలోని తిమ్మాపూర్‌కి చెంది లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బియ్యాల తిరుపతి నియామకమయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు తన నివాసంలో తిరుపతికి నియామకపత్రాన్ని అందజేశారు.

కమిటీ ఎన్నిక

సీసీసీ నస్పూర్, మార్చి 20: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీగా కొమ్ము వెంకటేశ్వర్లు, పిట్ అధ్యక్షుడిగా నరేందర్ ఎన్నికైనట్లు కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పేరం రమేశ్ అన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- నస్పూర్‌లో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

సీసీసీ నస్పూర్, మార్చి 20: లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచిర్యాల కలెక్టర్ సంతోష్ కోరారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి బుధవారం నస్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. సీసీసీ కార్నర్ వద్ద ప్రతిజ్ఞ చేసిన అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. స్వీప్‌లో భాగంగా వాక్ టూ పోలింగ్ బూత్, ఓటు వినియోగం, ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆర్డీవో వడాల రాములు, స్వీప్ సమన్వయకర్త రాంచందర్, నస్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సమత, సీఐ ఆకుల అశోక్, ఎస్ఐ రవికుమార్, మున్సిపల్ రెవెన్యూ అధికారి కే సతీశ్, మెప్మా ఆర్పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

లాభాల్లో యూనివర్సల్ బ్యాంకు

- యూనివర్సల్ బ్యాంక్ చైర్మన్ వినయ్ కుమార్

మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ వినయ్ కుమార్

మంచిర్యాల అర్బన్, మార్చి 20 : యూనివర్సల్ కో ఆపరేటివ్ బ్యాంక 2023-24 ఆర్థ సంవత్సరంలో రూ. 37.62 లక్షల లాభాల్లో ఉందని బ్యాంకు చైర్మన్ వీ వినయ్‌కుమార్ వెల్లడించారు. బుధవారం బ్యాంకు మీటింగ్ హాలులో 45వ సర్వసభ్య సమావేశంలో ఆయన పలు విషయాలు తెలిపారు. మంచిర్యాల, సీసీసీలలో ఏటీఎం సౌకర్యం కల్పించామని, సీసీసీ ఎక్స్‌టెన్షన్ కౌంటర్ బ్రాంచ్‌గా మారిందన్నారు. బ్యాంకు నుంచి రేపే డెబిట్ కార్డులు, క్యూఆర్ స్కానర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. బ్యాంకు ఇన్‌చార్జి సీఈ కేవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ బ్యాంకు చిన్న, మధ్య తరగతి ప్రజలకు రుణసదుపాయం కల్పిస్తూ వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటునిస్తున్నదన్నారు. బ్యాంకు అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తున్న వాటాదారులు, ఖాతాదారులు, మున్సిపల్ అధికారులు, బ్యాంకు సిబ్బందికి, రిజర్వ్ బ్యాంకు, సహకార శాఖకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ పూర్ణ చందర్‌రావు, డైరెక్టర్లు ప్రసాదరావు, రాజలింగు, రత్నం, సుశీల, భాగ్యలక్ష్మి, వాటాదారులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌర సేవా పురస్కారం



పురస్కారం అందజేస్తున్న ఎస్ఐ రవికుమార్

సీసీసీ నస్పూర్, మార్చి 20: విద్యా విభాగంలో ఉత్తమ సేవలందిస్తున్న సీసీసీ నస్పూర్‌కు చెందిన అంబాల రాజ్‌కుమార్‌కు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉత్తమ పౌర సేవా పురస్కారాన్ని ప్రకటించింది. బుధవారం నస్పూర్‌లోని సృష్టి ఇన్‌స్టిట్యూట్‌లో హ్యూమన్ రైట్స్ సోషల్ సర్వీస్ అండ్ సోషల్ జస్టిస్ చేంజ్ ఫర్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మంగ కంపల్లి హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు గోదారి వెంకటసాయి, సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ రాజ్‌కుమార్‌కు పౌర సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం

మందమర్రి, మార్చి 20: గొర్రెల పెంపకమే కుల వృత్తి కలిగిన కురుమలకు వేరే సామాజికవర్గంతో పొత్తు పెట్టకుండా కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం కోరారు. మండల పరిధిలోని గాంధారి వనంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలోని కురుమ సంఘం పట్టణ, మండలాల కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కురుమలు గొర్రెల పెంపకమే జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్నారన్నారు. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ద్వారా కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు, యువత అధ్యక్షుడు వేనంక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కోరె రంజిత్, కొక్కెర చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి పెద్దల సత్యం, కార్యదర్శులు చిర్రం రమేశ్, ఎల్కపల్లి వెంకటేశ్, కట్ట చంద్రశేఖర్, ప్రకాశ్, ఎల్లయ్య, కుమార్, కుమారస్వామి, బైరి సత్యనారాయణ, జుంజి తిరుపతి, కొంగొండ సత్యనారాయణ, జడ కుమారస్వామి, కర్రె రాజయ్య, శివలింగు, జడ భీరేశ్, భీరయ్య, దుర్కి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- డీసీపీ అశోక్ కుమార్
- జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్

మంచిర్యాల ఏసీపీ, మార్చి 20: ఈ నెల 16 న పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎన్నికల సందర్భంగా మంచిర్యాలకు వచ్చిన సీఆర్‌పీఎఫ్ బలగాలతో స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ఐబీ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్‌తో కలిసి హాజరై వారు మాట్లాడారు. జిల్లాకు వచ్చిన బలగాలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు వెళ్లనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, లిక్కర్, నగదు సీజ్ చేసి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మావోల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్ బలగాలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ బన్సీలాల్, ఎస్ఐలు రాములు, మహేందర్, ఏఎస్ఐ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, అధికారులు

విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న పీఠాధిపతి

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

నెన్నెల, మార్చి 20 : నెన్నెలలోని గంగాధర ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన యాగ హోమాలు నిర్వహించి బుధవారం ఆలయంలో నూతనంగా శివపంచాయతన విగ్రహాలను శృంగేరి శివగంగా పీఠాధిపతిపురుషోత్తమ భారత మహాస్వామి, బ్రహ్మశ్రీ గట్టు నరహరి శర్మ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో గంగాధర శివ పంచాయతన నవగ్రహ శిఖర, యంత్ర మూర్తి స్థిర ప్రతిష్ఠాపన, హన్మాన్ ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠ చేపట్టారు. నూతన విగ్రహాల జలాభిషేకం, ఊరేగింపు, శిఖర, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

నిరసనలు చేస్తే చర్యలు తప్పవు

- ఎన్నికల కోడ్‌ను పాటించాలి
- లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్

నిర్వాసితులతో మాట్లాడుతున్న సీఐ నరేందర్

లక్షెట్టిపేట, మార్చి 20: జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులు రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపడితే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసులు నమోదవుతాయని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో లక్షెట్టిపేట, ఇటిక్యాల, పోతపల్లి, సూరారం, గుల్లకోట గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు, భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదవుతాయని, ఆ తర్వాత ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. పోలీసులు ప్రజల కోసం ప్రజల బాగోగులు చూసేందుకే పని చేస్తున్నారని అది గుర్తించి సహకరించాలని తమకు ఎలాంటి సమస్య ఉన్నా సంబంధిత అధికారుల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట పట్టణ ఎస్ఐ చంద్రకుమార్ ఉన్నారు.

హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్న..

- ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మంచిర్యాల అర్బన్, మార్చి 20 : ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నానని, ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లో నియోజక వర్గ అభివృద్ధికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కాలేజ్ రోడ్ నుంచి అంతర్గాం వరకు బ్రిడ్జి నిర్మిస్తే అది కేవలం కొందరి రాజకీయ నాయకులకే మేలు జరుగుతుందని, అలా కాకుండా అది ముల్కల్ల ప్రాంతంలో నిర్మిస్తే అందరికీ ఉపయోగపడుతుందని తెలిపారు. కరకట్ట నిర్మాణానికి రూ.270 కోట్లు మంజూరు చేయించానని, ఎన్నికల కోడ్ ముగియగానే ఐబీలో 4.01 ఎకరాల్లో 600 బెడ్లతో హాస్పిటల్ నిర్మిస్తున్నామని, ఇందులో 225 బెడ్లతో ఎంసీహెచ్, 375 బెడ్లతో జనరల్ హాస్పిటల్ నిర్మిస్తామని తెలిపారు. డంప్ యార్డు సమస్య పరిష్కారానికి సింగరేణి స్థలంలో యార్డు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సింగరేణి స్థలంలో నిర్మాణాలు చేపట్టిన వారికి స్థలంపై పట్టాలు ఇస్తామన్నారు. మంచిర్యాలలో అదనంగా రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తపాల్‌పూర్ నుంచి లక్షెట్టిపేట చౌరస్తా వరకు నాలుగు లైన్ల రోడ్ మంజూరైందన్నారు. ఎన్నికల కోడ్‌తో కొన్ని పనులు నిలిచినట్లు తెలిపారు.

పాఠశాలల మరమ్మతులకు నిధులు..

ఇటీవల రాష్ట్రంలోనే మొదటిసారిగా నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎంఈవోలు, డీఈవో, అదనపు కలెక్టర్, కలెక్టర్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశం సత్ఫలితాలను ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సమావేశం ఫలితంగానే పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ, విద్యుత్ తదితర సమస్యలు బయటకు వచ్చాయని, వాటిని మరమ్మతు చేయడానికి నియోజక వర్గానికి సుమారు రూ.18 కోట్లు తీసుకువచ్చానన్నారు. పాఠశాల బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్కిల్ల వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేశ్, గడ్డం త్రిమూర్తి, బండారు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- పౌష్టికాహారం అందేలా చూడాలి
- అదనపు కలెక్టర్ రాహుల్

మంచిర్యాల అర్బన్, మార్చి 20 : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారుల ఆరోగ్య స్థితి గతులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ బీ రాహుల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో డీడబ్ల్యూవో చిన్నయ్యతో కలిసి అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా పిల్లలు, గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు. మూడేండ్ల లోపు పిల్లలకు అవసరమైన బియ్యం, పప్పులు, గ్రుడ్లు వారి ఇంటికి అందించేందుకు చర్యలు తీసుకోవాలని, గర్భిణుల వివరాలను పీహెచ్‌సీ, ప్రభుత్వ దవాఖానల్లో నమోదు చేయించుకునేలా సూచించాలన్నారు. కేంద్రాలకు వచ్చే పిల్లల బరువు, ఎత్తు, కొలతలు, మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రతి రోజూ పిల్లలకు ఆహారం అందించే సమయంలో ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పిల్లలు కథల పుస్తకాలు, పాటలు, గ్రూప్ యాక్టివిటీస్‌లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. పిల్లల నాలుగు నెలల పురోగతి నివేదికలు రూపొందించాలని, చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా 25 అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శ అంగన్ వాడీ కేంద్రాలుగా మార్చుతున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన హాజీపూర్ మండలం వేంపల్లి అంగన్ వాడీ టీచర్ అరుణకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, టీచర్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్

హాజరైన అంగన్ వాడీ టీచర్లు

తాండూర్‌లో..

తాండూర్, మార్చి 20 : పోషకాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటామని తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి సూపర్‌వైజర్ మమత అన్నారు. పోషణ్ పక్వాడ్‌లో భాగంగా బుధవారం మాదారం, తాండూర్ సెక్టర్ల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జమున, లక్ష్మి, కరుణ, విజయ, సీత, ఎనగంటి సువర్ణ, తిరుమలేశ్వరి, ఆయాలు, తల్లులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, మార్చి 20 : మండలంలోని దేవాపూర్ 2వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్‌లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్ మునీశ్వరి, తల్లులు, గర్భిణులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, మార్చి 20 : మండలంలోని సుర్జాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం లో భాగంగా బుధవారం గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఇందిర అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, సరోజ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాండూర్: అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

సింగరేణి

పనిలో రక్షణే ప్రథమం

- సింగరేణి ఈఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డైరెక్టర్ సత్యనారాయణరావు

జైపూర్, మార్చి 20: పని ప్రదేశాల్లో రక్షణే ప్రథమమని, రక్షణని జీవితంలో భాగం చేసుకోవాలని సింగరేణి ఈఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. 53వ రక్షణ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం జైపూర్ విద్యుత్ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని ప్రదేశాల్లో రక్షణ పరికరాలను వాడుతూ పని చేయాలన్నారు. విధులకు వచ్చి వెళ్లేటప్పుడు కూడా రక్షణ సూత్రాలను పాటించాలన్నారు. ఎస్టీపీపీ ఈడీ బస్వీరెడ్డి మాట్లాడుతూ రక్షణ విషయంలో ఏదైనా లోపం కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. ప్లాంట్ క్యాపిటల్ ఓవర్ హాలింగ్ సీవోహెచ్‌ను రికార్డు స్థాయిలో 35 రోజుల్లో చిన్న ప్రమాదం లేకుండా పూర్తి చేశామన్నారు. అనంతరం పలువురు ఉద్యోగులు రక్షణపై చిన్న నాటికలను ప్రదర్శించారు. వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం సోలార్ జానకీరాం, ఎస్ఓటూ డైరెక్టర్ కేవీ రావు, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్‌ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, సీఎంవోఐ ఎస్టీపీపీ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే 5 గనిలో వంద శాతం ఉత్పత్తి

- కార్మికులకు జీఎం అభినందన

ఆర్కే 5గనిపై మాట్లాడుతున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, మార్చి 20 : సింగరేణి వ్యాప్తంగా 100 శాతం ఉత్పత్తి లక్ష్యాలు ముందస్తుగా సాధించిన 2వ గనిగా శ్రీరాంపూర్ ఆర్కే 5గని నిలిచిందని జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్కే 5గనిని సందర్శించి జీఎం సంజీవరెడ్డి ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంపై కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్లను అభినందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలోని 24 భూగర్భగనుల్లో కేవలం 2 గనులు మాత్రమే ఇప్పటి వరకు 100 శాతం ఉత్పత్తి సాధించాయని, ఆ రెండు శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6, ఆర్కే 5గనుల కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తితో లక్ష్యాలు సాధించాలన్నారు. గనికి నిర్దేశించిన 2.70 లక్షల టన్నులు 11 రోజుల ముందే సాధించడం అభినందనీయమని డీవైజీఎం ఏజెంట్ ఏవీ రెడ్డి, గని డీవైజీఎం అబ్దుల్ ఖాదర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, ఈఈ రాధాకృష్ణ, సీనియర్ పీవో రణదీప్‌గౌడ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి నర్సింగారావు, ఏరియా కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, తదితరులున్నారు.

కోల్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

మందమర్రి, మార్చి 20: సింగరేణి మందమర్రి ఏరియాలో పని చేస్తున్న కోల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు, క్లీనర్లకు వేతనాలను పెంచి సమస్యలను పరిష్కరించాలని కోల్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగె ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పాల్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డ్రైవర్లకు కనీస వేతనం రూ.32 వేలకు క్లీనర్లకు రూ.18 వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ప్రతి నెలా 10వ తేదీనే వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి యాజమాన్యం స్పందించి వేతనాలు పెంచి, సమస్యలను పరిష్కరించినట్లయ